www.nagaranijam.com
RNI NO : APTEL/2013/54450

నగరనిజం
తెలుగు దినపత్రికలో పనిచేయుటకు విలేకరులు కావలెను ఆసక్తి ఉన్నవారు ఈ క్రింది నెంబర్ ఫోన్‌కి చేయగలరు : ☎8247467562
Email Id : nagaranijam@gmail.com
Website : www.nagaranijam.com

# నగరనిజం

www.nagaranijam.com   అక్షరనిజం నగరనిజం   తెలుగు దిన పత్రిక

NN NEWS నగరనిజం

| సంపుటి : 13 | సంచిక : 161 | రంగారెడ్డి | సంపాదకులు : ఏలె. పురుషోత్తం | 1 సోమవారం, సెప్టెంబర్ 2025 | పేజీలు : 4+ | ₹ 3 |
|---|---|---|---|---|---|---|
| Volume : 13 | Issue : 161 | Rangareddy | Editor : Yela.Purushotham | 1 Monday ,September 2025 | Pages : 4 + | Price : 3/- |

Published From Rangareddy,Circulated by Hyderabad, Nalgonda, Khammam, Karimnagar, Warangal, Mahaboobnagar, Medak, Nizamabad, Adilabad

## ఆపరేషన్ సింధూర్ తో ప్రపంచానికి భారత్ సత్తా

# ఏమిటో తెలిసింది



- గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ
- శంషాబాద్ (మం) లోని శ్రీరామ నగరం వద్ద నేత్ర విద్యాలయ 18వ వార్షికోత్సవ వేడుకల్లో పాల్గొన్న గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ
- గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ కు మంగళ శాసనాలు అందజేసిన త్రిదండి
- చిన్న జీయర్ స్వామి
- నేత్ర విద్యాలయ విద్యార్థుల కృషిని అభినందించిన గవర్నర్






**రాజేంద్రనగర్, ఆగస్టు 31 (నగరనిజం ప్రతినిధి):** ఆపరేషన్ సింధూర్ ద్వారా శత్రు దేశం పాకిస్తాన్ తో పాటు ప్రపంచానికి భారతదేశం సత్తా ఏమిటో రుచి చూపించామని తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ పేర్కొన్నారు. కాశ్మీర్ ఉగ్రదాడి ఘటనకు ప్రతీకారంగా భారత ప్రభుత్వం చేపట్టిన ఆపరేషన్ సింధూర్ తో పాకిస్తాన్ కు గుణపాఠం చెప్పినట్లు అయిందని గవర్నర్ వ్యాఖ్యానించారు. ఆదివారం నాడు రంగారెడ్డి జిల్లా శంషాబావేడుకలకు ముచ్చింతల్ లోని శ్రీరామనగరం వద్ద నేత్ర విద్యాలయ 18వ ఫౌండేషన్ వేడుకలకు గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా త్రిదండి చిన్న జీయర్ స్వామి సారధ్యంలో ఆలయ వేద పండితులు పూర్ణకుంభంతో గవర్నర్ కు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం త్రిదండి చిన్న జీయర్ స్వామి పర్యవేక్షణలో జరిగిన కార్యక్రమంలో మాట్లాడిన గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ.... సనాతన హిందూ ధర్మ పరిరక్షణ కోసం త్రిదండి చిన్న జీయర్ స్వామి చేస్తున్న కృషి అమోఘమని ప్రశంసించారు. ప్రపంచానికి మార్గ నిర్దేశం చేసిన సమతా మూర్తి శ్రీ రామానుజాచార్యుల అడుగుజాడల్లో నడుస్తూ సనాతన హిందూ ధర్మ పరిరక్షణ కోసం చిన్న జీయర్ స్వామి ఎంతగానో కృషి చేస్తున్నారని గవర్నర్ ప్రశంసల జల్లు కురిపించారు. తాను తెలంగాణ గవర్నర్ గా పదవీ బాధ్యతలు చేపట్టాక ఇప్పటివరకు రెండోసార్లు త్రిదండి శ్రీమన్నారాయణ చిన్న జీయర్ స్వామిని కలుసుకోవడం జరిగిందన్న గవర్నర్.... స్వామీజీని కలుసుకోవడం ద్వారా తాను ఎంతో ప్రేరణ పొందానని గుర్తు చేసుకున్నారు. త్రిదండి చిన్న జీయర్ స్వామి అమెరికా, లండన్ వంటి అనేక దేశాల్లో పర్యటిస్తూ సనాతన హిందూ ధర్మంతో పాటు హిందూ సంస్కృతి సాంప్రదాయాలను ప్రపంచానికి చాటుతున్నారని గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ అభినందించారు. ప్రపంచ దేశాల్లో దేశం తరపున




అంబాసిడర్లు ఉంటారని అయితే ధర్మరక్షణ కోసం కృషి చేస్తున్న చిన్న జీయర్ స్వామి లాంటివారు దేశం తరపున నిజమైన అంబాసిడర్లు అని గవర్నర్ కొనియాడారు. ఆపరేషన్ సింధూర్ అంశాన్ని కళ్లకు కడుతూ నేత్ర విద్యాలయ విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమం పై గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ప్రశంసలు జల్లు కురిపించారు. రామాయణం నుండి మొదలుకొని మహాభారతం వరకు జరిగిన యుద్ధాలన్నీ అధర్మానికి వ్యతిరేకంగా జరిగినవేనని, అధర్మంపై ధర్మం దే అంతిమ విజయమన్న నగ్న సత్యాన్ని రామాయణ, మహాభారత యుద్ధాలు నిరూపించాయని గవర్నర్ వివరించారు. ఇటీవల జరిగిన ఆపరేషన్ సింధూర్ కూడా అధర్మంపై జరిగిన పోరాటమేనన్న గవర్నర్ జిష్ణుదేవ్వర్మ.... ఈ పోరాటంలో అంతిమ విజయం ధర్మానిదే అని చెప్పుకొచ్చారు. నరేంద్ర మోడీ సాధ్యం లోని భారత ప్రభుత్వం చేపట్టిన ఆపరేషన్ సింధూర్ ద్వారా శత్రు దేశం పాకిస్తాన్ తో పాటు ప్రపంచ దేశాలకు భారత శక్తి సామర్థ్యాలు ఏమిటో రుచి చూపించామని జిష్ణు దేవ్ వర్మ పేర్కొన్నారు. ఆపరేషన్ సిందూర్ పాకిస్తాన్ కు గుణపాఠం వంటిదని ఆయన అభిప్రాయపడ్డారు. మరోవైపు త్రిదండి చిన్న జీయర్ స్వామి సారథ్యంలో నేత్ర విద్యాలయ విద్యార్థులను తీర్చిదిద్దుతున్న తీరును గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ ఎంతగానో ప్రశంసించారు. చిన్న జీయర్ స్వామితో కలిసి నేత్ర విద్యాలయ 18వ ఫౌండేషన్ వేడుకల్లో పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు గవర్నర్. ఈ కార్యక్రమంలో త్రిదండి శ్రీమన్నారాయణ చిన్న జీయర్ స్వామి, అహోబిల జీయర్ స్వామి, రామనాథ జీయర్ స్వామి, జీవా అధ్యక్షుడు లక్ష్మీ నరసింహారావు, జీవా కార్యదర్శి సీ.పురుషోత్తం రావు తదితరులు పాల్గొన్నారు.






# ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో జస్టిస్ సుదర్శన్ రెడ్డి విజయం ఖాయం

- కాంగ్రెస్ నేత గడ్డం శేఖర్ యాదవ్
- ఇండియా కూటమి ఉపరాష్ట్రపతి అభ్యర్థి జస్టిస్ సుదర్శన్ రెడ్డిని ఘనంగా సన్మానించిన గడ్డం శేఖర్ యాదవ్
- దక్షిణాది పర్యటన ముగించుకొని హైదరాబాద్ చేరుకున్న ఉపరాష్ట్రపతి అభ్యర్థి జస్టిస్ సుదర్శన్ రెడ్డి
- విమానాశ్రయంలో ఘనంగా స్వాగతం పలికిన శంషాబాద్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కాంగ్రెస్ గడ్డం శేఖర్ యాదవ్





**రాజేంద్రనగర్, ఆగస్టు 31 (నగరనిజం ప్రతినిధి):** ఇండియా కూటమి ఉపరాష్ట్రపతి అభ్యర్థి జస్టిస్ బి సుదర్శన్ రెడ్డి ని ఘనంగా సన్మానించారు. ఎన్నికల ప్రచారం లో భాగంగా దక్షిణాది పర్యటనను ముగించుకొని ఆదివారం నాడు హైదరాబాద్ చేరుకున్నారు ఉపరాష్ట్రపతి అభ్యర్థి జస్టిస్ బి సుదర్శన్ రెడ్డి. ఈ మేరకు శంషాబాద్ విమానాశ్రయంలో ఆయనకు మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గడ్డం శేఖర్ యాదవ్ ఘనంగా స్వాగతం పలికారు. శాలువా కప్పి పుష్ప గుచ్ఛం అందించి అభినందనలు తెలిపారు. ఇండియా కూటమి ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా పోటీ చేస్తున్న జస్టిస్ బి సుదర్శన్ రెడ్డి ఢిల్లీలో నామినేషన్ దాఖలు చేసిన అనంతరం తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాల్లో పర్యటించారు. ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో తనకు మద్దతు ఇచ్చి గెలిపించాల్సిందిగా ఇండియా కూటమి పార్టీలను కోరుతూ ఆయన దక్షిణాది రాష్ట్రాల్లో పర్యటిస్తూ వస్తున్నారు. ఈ మేరకు దక్షిణాది పర్యటన ముగించుకొని ఆదివారం నాడు హైదరాబాద్ చేరుకున్నారు జస్టిస్ బి సుదర్శన్ రెడ్డి. ఈ నేపథ్యంలో హైదరాబాద్ చేరుకున్న ఉపరాష్ట్రపతి అభ్యర్థి జస్టిస్ బి సుదర్శన్ రెడ్డికి శంషాబాద్ విమానాశ్రయంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గడ్డం శేఖర్ యాదవ్ ఘనంగా స్వాగతం పలికి సన్మానించారు. ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో ఇండియా కూటమి అభ్యర్థిగా సుదర్శన్ రెడ్డి విజయం సాధించడం ఖాయమని ఈ సందర్భంగా గడ్డం శేఖర్ యాదవ్ విశ్వాసం ప్రకటించారు. తెలుగు రాష్ట్రాలకు చెందిన న్యాయ కోవిదుడు జస్టిస్ సుదర్శన్ రెడ్డికి అన్ని రాజకీయ పక్షాలు అండగా నిలిచి గెలిపించాల్సిన అవసరం ఎంతైనా ఉందని గడ్డం శేఖర్ యాదవ్ అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ క్రమశిక్షణ సంఘం అధ్యక్షుడు మల్లు రవి, రాజ్యసభ సభ్యుడు అనిల్ కుమార్ యాదవ్, బలరాం నాయక్, సురేష్ షట్కర్, ప్రభుత్వ సలహాదారు వేణుగోపాల్, ఫుడ్ కార్పొరేషన్ చైర్మన్ ఎంఏ ఫయుం బాయ్, రంగారెడ్డి జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు నాగేందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి గౌరీ సతీష్, కాంగ్రెస్ నేతలు చందు యాదవ్ మహేష్ బాబు, శ్రీనాథ్, శివ తదితరులు పాల్గొన్నారు.

## మాజీ క్రికెటర్ అజారుద్దీన్ కు మంత్రి పదవి?

- ఎమ్మెల్సీగా టీమిండియా మాజీ కెప్టెన్ అజారుద్దీన్
- గవర్నర్ కోటాలో నామినేట్ చేస్తూ తెలంగాణ కేబినెట్ నిర్ణయం
- త్వరలో జరగనున్న మంత్రివర్గ విస్తరణలో చోటు దక్కే అవకాశం
- కేబినెట్‌లో ముస్లిం ప్రాతినిధ్యం లేదన్న విమర్శలకు చెక్
- జూబ్లీహిల్స్ ఉప ఎన్నికపై దృష్టి పెట్టిన వేళ అనూహ్య పరిణామం
- సుప్రీంకోర్టు తీర్పుతో ఖాళీ అయిన స్థానంలో అజార్‌కు అవకాశం



**రాజేంద్రనగర్, ఆగస్టు 31 (నగరనిజం ప్రతినిధి):** భారత క్రికెట్ జట్టు మాజీ కెప్టెన్, తెలంగాణ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మహమ్మద్ అజారుద్దీన్‌కు రాష్ట్ర రాజకీయాల్లో కీలకమైన అవకాశం దక్కబోతోంది. ఆయన్ను గవర్నర్ కోటాలో శాసనమండలి సభ్యుడిగా (ఎమ్మెల్సీ) నామినేట్ చేస్తూ రాష్ట్ర కేబినెట్ కీలక నిర్ణయం తీసుకుంది. ఈ పరిణామంతో, త్వరలో జరగనున్న మంత్రివర్గ విస్తరణలో అజారుద్దీన్‌కు చోటు కల్పించడం దాదాపు ఖాయమని రాజకీయ వర్గాల్లో జోరుగా చర్చ జరుగుతోంది. జూబ్లీహిల్స్ అసెంబ్లీ స్థానానికి జరగనున్న ఉప ఎన్నికలో కాంగ్రెస్ అభ్యర్థిగా తానే బరిలో ఉంటానని కొద్ది వారాల క్రితం అజారుద్దీన్ ప్రకటించిన నేపథ్యంలో, తాజా కేబినెట్ నిర్ణయం అందరినీ ఆశ్చర్యానికి గురిచేసింది. అయితే, పార్టీ నాయకత్వం ఆయన్ను ఒప్పించి ఎమ్మెల్సీ పదవికి అంగీకరింపజేసినట్లు తెలుస్తోంది. కేబినెట్ నిర్ణయంపై అజారుద్దీన్ కూడా స్పందించారు. "గవర్నర్ కోటాలో నన్ను ఎమ్మెల్సీగా నామినేట్ చేయాలని కేబినెట్ నిర్ణయించడం చాలా గౌరవంగా భావిస్తున్నాను. రాష్ట్రానికి చిత్తశుద్ధితో సేవ చేసేందుకు నేను కట్టుబడి ఉన్నాను" అని ఆయన 'ఎక్స్' వేదికగా కాంగ్రెస్ అధిష్ఠానానికి కృతజ్ఞతలు తెలిపారు.

### ముస్లిం ప్రాతినిధ్యం కోసమేనా?

రేవంత్ రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 20 నెలలు కావస్తున్నా మంత్రివర్గంలో ముస్లింలకు ప్రాతినిధ్యం కల్పించకపోవడంపై తీవ్ర విమర్శలు వెల్లువెత్తాయి.

మిగతాది 4లో

## గణేష్ నిమజ్జనం వేడుకల్లో చిందులతో ఆకట్టుకున్న మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి





**షాద్నగర్ ప్రతినిధి ఆగస్టు 31 నగర నిజం** వినాయక చవితి ఉత్సవాల్లో భాగంగా 5వ రోజు షాద్ నగర్ లో జరిగిన నిమజ్జన వేడుకలలో భాగంగా షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి, కొత్తూరు మాజీ జెడ్పిటిసి మామిడి శ్యాంసుందర్ రెడ్డి, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కే చెన్నయ్య, యువ నాయకుడు మురళీమోహన్ అప్పి, ప్రతాప్ రెడ్డి వ్యక్తిగత కార్యదర్శి నాగరాజ్ తదితరులు పాల్గొన్నారు యువత పెద్ద ఎత్తున హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన బ్యాండు మేళాలు మ్యూ జిక్ సిస్టం మధ్య మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి శ్యాంసుందర్ రెడ్డి తదితరులు చిందులతో అలరించారు. మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డి కార్యాలయంలో ఏర్పాటుచేసిన గణేష్ మండపం సందర్భంగా గత ఐదు రోజులుగా పూజలు అందుకున్న గణనాథుడు ఈరోజు నిమజ్జనానికి తరలిస్తున్నట్లు వ్యక్తిగత కార్యదర్శి నాగరాజు తెలిపారు. ఈ సందర్భంగా యువత డ్రెస్ కోడ్ వేడుకల్లో అలరించింది. ఆటపాటలతో భక్తిశ్రద్ధలతో వినాయక మహారాజుని నిమజ్జనానికి తరలించారు.

## అంగన్వాడి టీచర్ల పని భారాన్ని తగ్గించాలి

- సీఐటీయూ మున్సిపల్ కన్వీనర్ ఏల్లేష్
- అంగన్వాడి యూనియన్ సెక్టార్ కమిటీ ఎన్నిక



**ఇబ్రహీంపట్నం, ఆగస్టు 31 ( నగరనిజం ) :** అంగన్వాడిల పని భారాన్ని తగ్గించాలని సీఐటీయూ మున్సిపల్ కన్వీనర్ చింతపట్ల ఎల్లెష్ డిమాండ్ చేశారు. ఆదివారం ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలోని పాషా, నరహరి స్మారక కేంద్రంలో అంగన్వాడీ టీచర్ల సమావేశం నిర్వహించారు. అనంతరం నూతన సెక్టార్ కమిటీని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా సీఐటీయూ ఇబ్రహీంపట్నం మున్సిపల్ కన్వీనర్ చింతపట్ల ఎల్లేశ మాట్లాడుతూ... అంగన్వాడి టీచర్ల పని భారాన్ని తగ్గించాలని డిమాండ్ చేశారు. ఐసిడిఎస్ కు సంబంధంలేని ఈకేవైసీనీ రద్దు చేయాలని, పోషన్ ట్రాకర్ లేదా ఎన్హెచ్టిఎస్ యాప్లలో ఏదైనా ఒకటే అమలు చేయాలని, ప్రీ ప్రైమరీ పాఠశాలలు నిర్వహణ అంగన్వాడీ సెంటర్లకు అప్పజెప్పాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అంగన్ వాడిల సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరారు. ఇబ్రహీంపట్నం సెక్టార్ అంగన్వాడి అధ్యక్షురాలుగా జి.బాలమణి, కార్యదర్శిగా అండాలు, కోశాధికారి ఐలమ్మ, ఉపాధ్యక్షురాలుగా పద్మ, లక్ష్మమ్మ, నాగరాణి, సహాయ కార్యదర్శిలుగా అండాలు, భారతమ్మ, తదితరులను ఎన్నుకున్నారు. అంగన్వాడి టీచర్ల సమస్యలపై సీఐటీయూ అలుపెరుగని పోరాటం చేస్తుందని వాటి పరిష్కారం కోసం కృషి చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు బోడ.యాదగిరి, ఇబ్రహీంపట్నం సెక్టార్ అంగన్వాడి టీచర్లు, తదితరులు పాల్గొన్నారు.

# ఆధ్యాత్మికతకు నిలయం వివేకానంద కాలనీ





- శంషాబాద్ ఏసీపీ శ్రీకాంత్ గౌడ్
- హిందూ వికాస గణేష్ ఉత్సవ కమిటీ పై ఏసీపీ శ్రీకాంత్ గౌడ్ ప్రశంసల జల్లు
- వినాయక నవరాత్రి ఉత్సవాల్లో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఏసీపీ శ్రీకాంత్ గౌడ్

**రాజేంద్రనగర్, ఆగస్టు31 (నగరనిజం ప్రతినిధి):** భారతీయ సంస్కృతి, సాంప్రదాయాలను ప్రతిబింబించేలా ఆధ్యాత్మికతకు శంషాబాద్ లోని వివేకానంద కాలనీ నిలయంగా మారిందని శంషాబాద్ ఏసీపీ శ్రీకాంత్ గౌడ్ అభిప్రాయపడ్డారు. మట్టి వినాయకుడిని ప్రతిష్టించడం ద్వారా పర్యావరణ పరిరక్షణ విషయంలో ప్రజలను చైతన్యవంతులను చేయడానికి వివేకానంద కాలనీ లోని శ్రీ హిందూ వికాస గణేష్ ఉత్సవ కమిటీ చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. ఈ మేరకు కమిటీ అధ్యక్షుడు రఘునాథరెడ్డి కృషిని ఎంతగానో అభినందించారు ఏసీపీ శ్రీకాంత్ గౌడ్ . రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని వివేకానంద కాలనీ లో హిందూ వికాస గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వరసిద్ధి వినాయకుడి పూజా కార్యక్రమంలో శంషాబాద్ఏసీపీ శ్రీకాంత్ గౌడ్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ మేరకు శంషాబాద్ ఏసీపీ శ్రీకాంత్ గౌడ్ తో పాటు ఏసీపీ భాస్కర్ గౌడ్, ఏసీపీ అమృతా రెడ్డి, శంషాబాద్ ఆర్.జి.ఐ.ఏ ఇన్స్పెక్టర్ బాలరాజు, సంగారెడ్డి ఇన్స్పెక్టర్ మహేష్ గౌడ్, ఇన్స్పెక్టర్ కిరణ్ బిల్లా, డాక్టర్ యుగంధర్, డాక్టర్ నరసింహ తదితర అధికారుల బృందం.... శ్రీ వరసిద్ధి వినాయక నవరాత్రి పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ మేరకు స్వామివారికి వారు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడిన శంషాబాద్ ఏసీపీ శ్రీకాంత్ గౌడ్ ..... వినాయక నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని వివేకానంద కాలనీలో హిందూ వికాస గణేష్ ఉత్సవ కమిటీ నేతలు నిర్వహిస్తున్న ఆధ్యాత్మిక కార్యక్రమాల పట్ల ప్రశంసల జల్లు కురిపించారు.తాను గతంలో పని చేసిన అనేక ప్రాంతాల్లో వినాయక ఉత్సవాల్లో పాల్గొన్నానని, అయితే ఈ తరహా ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించడం చూడలేదని ఏసీపీ శ్రీకాంత్ గౌడ్ అభిప్రాయపడ్డారు. ఆధ్యాత్మిక కార్యక్రమాలతో ప్రజల్లో భక్తి భావాన్ని నింపుతూనే హిందూ సంస్కృతి సాంప్రదాయాలను కాపాడడానికి హిందూ వికాస గణేష్ ఉత్సవ కమిటీ చేస్తున్న కృషి పట్ల ఆయన ప్రశంసల జల్లు కురిపించారు. మరోవైపు పర్యావరణ పరిరక్షణ బాధ్యత ప్రతి ఒక్కరిదన్న విషయాన్ని ఏ ఒక్కరూ మర్చిపోరాదని ఏసీపీ శ్రీకాంత్ గౌడ్ గుర్తు చేశారు. ఈ తరుణంలో ఒకవైపు ప్రజల్లో భక్తి భావాన్ని నింపుతూనే మట్టి గణపతిని ప్రతిష్టించి పూజించడం ద్వారా పర్యావరణ పరిరక్షణ పై హిందూ వికాస గణేష్ ఉత్సవ కమిటీ సమాజానికి చక్కని సందేశం ఇచ్చిందని ఆయన కొనియాడారు. ఇందుకోసం కృషి చేస్తున్న హిందూ వికాస గణేష్ ఉత్సవ కమిటీ అధ్యక్షుడు రఘునాథ్ రెడ్డిని ఏసీపీ శ్రీకాంత్ గౌడ్ అభినందించారు. సమాజంలోని ప్రతి ఒక్కరు వివేకానంద కాలనీలోని హిందూ వికాస గణేష్ ఉత్సవ కమిటీని ఆదర్శంగా తీసుకొని సమాజ శ్రేయస్సు కోసం కృషి చేయాలని ఏసీపీ శ్రీకాంత్ గౌడ్ పిలుపునిచ్చారు.

### అలరించిన విజయవల్లి భరద్వాజ కూచిపూడి నృత్య ప్రదర్శన

ఈ సందర్భంగా విజయవల్లి భరద్వాజ ఆధ్వర్యంలో శాంకరి నాట్యస్థల్ వారు నిర్వహించిన అద్భుత కూచిపూడి నృత్య ప్రదర్శన ఆహుతులను కట్టి పడేసింది.

600 మందికి అన్నదానం గణేష్ నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని వేడుకల్లో పాల్గొన్న 600 మంది భక్తులకు హిందూ వికాస కనీస ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించారు.పోలీసు అధికారులను ఘనంగా సన్మానించిన రఘునాథరెడ్డి. వివేకానంద కాలనీ లో నిర్వహిస్తున్న వినాయక నవరాత్రి ఉత్సవాల్లో పాల్గొనేందుకై విచ్చేసిన శంషాబాద్ ఏసీపీ శ్రీకాంత్ గౌడ్ తో పాటు ఏసీపీలు భాస్కర్ గౌడ్, అమృత రెడ్డి, ఇన్స్పెక్టర్లు బాలరాజు (ఆర్.జి.ఐ.ఏ), మహేష్ గౌడ్ (సంగారెడ్డి), కిరణ్ బిల్లాను హిందూ వికాస గణేష్ ఉత్సవ కమిటీ అధ్యక్షుడు రఘునాథరెడ్డి శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. అదేవిధంగా డాక్టర్ యుగేందర్, డాక్టర్ నరసింహ ను సైతం ఆయన ఘనంగా సన్మానించారు. అనంతరం వేద పండితుల చేత అధికారులకు ఆశీర్వచనం తో పాటు తీర్థ ప్రసాదాలు అందజేశారు.





## వాడవాడలా పూజలు అందుకుంటున్న గణనాథుడు

ఇబ్రహీంపట్నం, ఆగస్టు 31 ( నగరనిజం ) : గణేష్ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా పెద్ద అంబర్పేట మున్సిపాలిటీ 4వ వార్డులోని బ్యాంక్ కాలనీ ఫేస్-1, ఫేస్-2, యాదాద్రి నగర్, సాయినగర్ కాలనీ ఫేస్-3 పలు గణేష్ మండపాలను కమిటీ సభ్యుల ఆహ్వానం మేరకు తాజా మాజీ కౌన్సిలర్ వడ్డేపల్లి విద్యా విజేందర్ రెడ్డి గణనాథుడిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆ గణనాథుని ఆశీస్సులు కాలనీల వాసులపై ఉండాలని కోరినట్లు తెలిపారు. నవరాత్రి ఉత్సవాలలో తాము భాగస్వాములు కావడం సంతోషంగా ఉందన్నారు. అనంతరం పలు కాలనీల వాసులు వడ్డేపల్లి విద్యా విజేందర్ రెడ్డిని శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## విఘ్నేశ్వరుని దయతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలి

- యాచారం మాజీ ఎంపీపీ రాచర్ల వెంకటేశ్వర్లు
- అమ్మోరు తోట కాలనీలో అన్నదానం కార్యక్రమం
- గణనాధునికి ప్రసన్న - రాఘవేందర్ కుటుంబ సభ్యుల పూజలు



**ఇబ్రహీంపట్నం, ఆగస్టు 31 ( నగరనిజం ) :** ప్రజలందరూ దైవ సన్మార్గంలో నడిచినట్లయితే శాంతి ముక్తి మార్గం లభిస్తుందని, ఆ విఘ్నేశ్వరుని దయతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని యాచారం మాజీ ఎంపీపీ రాచర్ల వెంకటేశ్వర్లు ఆకాంక్షించారు. యాచారం మండల పరిధిలోని నందివనపర్తి గ్రామంలోని అమ్మోరు తోట కాలనీ ఆధ్వర్యంలో గత 20 సంవత్సరాలుగా కాలనీలో గణేష్ నవరాత్రి ఉత్సవాలు చాలా ఘనంగా నిర్వహిస్తున్నారు. నవరాత్రుల ఉత్సవాల భాగంగా ప్రతిష్టించిన గణనాథుడికి గుండె ప్రసన్న - రాఘవేందర్ కుటుంబ సభ్యులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదానం చేశారు. గుండె ప్రసన్న రాఘవేందర్ అన్నదాన కార్యక్రమం పూజా కార్యక్రమానికి మాజీ ఎంపీపీ రాచర్ల వెంకటేశ్వర్లు, మూడేడ్ల వెంకటరెడ్డి హాజరై మాట్లాడుతూ... అన్ని దానాలలో అన్నదానం గొప్పదని తెలిపారు. అన్నదాన కార్యక్రమం నిర్వహించడం చాలా సంతోషకరంగా ఉందని పేర్కొన్నారు. అదేవిధంగా ప్రజలందరూ భక్తిశ్రద్ధలతో సంతోషంగా పండుగ జరుపుకోవాలని పేర్కొన్నారు. యువత కూడా ఆధ్యాత్మిక కార్యక్రమంలో పాలుపంచుకోవడం సంతోషంగా ఉందన్నారు. కులమతాలకతీతంగా వినాయక చవితి ఉత్సవాలు జరుపుకోవాలని పిలుపునిచ్చారు. ఆధ్యాత్మిక భావంతో మానసిక శక్తి సిద్ధించడంతో పాటు సేవాదృక్పథం అలవడుతుందని, గ్రామాలలో స్నేహపూర్వక వాతావరణం నెలకొంటుందన్నారు. వినాయక చవితి నవరాత్రులు ప్రతి ఒక్కరూ భక్తి,శ్రద్ధలతో జరుపుకుంటూ లోక కళ్యాణార్థం, క్షేమం కోసం పూజలు, అన్నదానాలు నిర్వహించడం ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో నెర్ర శ్రీశైలం, షాహిద్, భూపతి రామకృష్ణ, పెరుమల్ల విక్రమ్, వంశీ, శెట్టిమళ్ళ శ్రీకాంత్, శ్రీనాథ్, పంబాల మధుకర్, శివాజీ, తెలగమళ్ళ రాజేందర్, ప్రశాంత్, కర్ణాకర్, శివ, అఖిల్, గుండె మధు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.



## యూరియా అందించడంలో ప్రభుత్వం విఫలం

- యూరియా రైతులకు సకాలంలో అందించాలి
- రైతులకు అవసరమైన యూరియా అందుబాటులో ఉంచాలి
- బీఆర్ఎస్ సీనియర్ నాయకులు డైరెక్టర్ జక్క రాంరెడ్డి



ఇబ్రహీంపట్నం, ఆగస్టు 31 ( నగరనిజం ) : రైతులకు యూరియా అందించడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, తుర్కయాంజాల్ రైతు సేవా సహకార సంఘం డైరెక్టర్ జక్క రాంరెడ్డి దుయ్యబట్టారు. ఈ సందర్భంగా ఆదివారం ఆయన ఒక ప్రకటనలో మాట్లాడుతూ... రాష్ట్ర వ్యాప్తంగా యూరియా కొరతతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వాపోయారు. రైతులు రోజుల తరబడి ఎరువుల కోసం క్యూలలో నిలబడి అవస్థలు పడుతున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని అన్నారు. ఈ పరిస్థితి పూర్తిగా ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనం అన్నారు. కాంగ్రెస్ అసమర్థ పాలన వల్లే రాష్ట్రంలో యూరియా కొరత ఏర్పడిందని విమర్శించారు. ఎరువులను సమయానికి రప్పించడంలో ప్రభుత్వం విఫలమైందన్నారు. యూరియా నిల్వలు ముందుగానే చేయకుండా ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందని ఆరోపించారు. సీఎం రేవంత్ రెడ్డికి రైతుల సమస్యలు అసలు పట్టింపే లేదని అన్నారు. రైతుల కోసం సీఎం సమయానికి నిర్ణయాలు తీసుకోవాలి కానీ, ఈ ప్రభుత్వం ఫోటోలు, ప్రచారాలతోనే బిజీగా ఉంటూ కాలయాపన చేస్తున్నారని ధ్వజమెత్తారు. కేంద్రం నుండి యూరియా కోటా రప్పించడంలో కాంగ్రెస్ నిర్లక్ష్యం చేసిందన్నారు. పేద రైతులు, కౌలు రైతులు ఎరువులు దొరకగా పంటలు నాశనం అవుతున్నాయని పేర్కొన్నారు. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వ హాయంలో రైతు సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇచ్చిందని చెప్పారు. సమయానికి యూరియా విత్తనాలు అందించి రైతుబంధు, రైతు బీమా, ఉచిత కరెంటుతో రైతులకు అండగా నిలిచిందని చెప్పారు. కానీ రాష్ట్రంలో నేటి పరిస్థితులు పూర్తి భిన్నంగా ఉన్నాయని, రైతుకు కనీసం యూరియా దొరకడం లేదన్నారు. దళారులు బ్లాక్ మార్కెట్లో అధిక ధరలకు అమ్ముతున్నారని, దళారీ వ్యవస్థను సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యక్షంగా ప్రోత్సహిస్తున్నారని విమర్శించారు. క్యూ లైన్ లో నిలబడి యూరియా కోసం పడిగాపులు కాస్తున్న పరిస్థితి దాపురించిందన్నారు. సీఎం రేవంత్ రెడ్డి వల్లే రాష్ట్రం దివాలా తీసిందన్నారు. కాంగ్రెస్ నాయకుల మాటలు కోటలు దాటిన చేష్టలు మాత్రం గుండు సున్నా అని ఆరోపించారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి రైతులకు సరిపడ యూరియాను అందుబాటులో ఉంచాలని, రైతాంగానికి యూరియాను అందించాలని డిమాండ్ చేశారు.

# వినాయక ఉత్సవాలు హైందవ సంస్కృతికి ప్రతీక

- మల్లికార్జున యాదవ సంఘం అధ్యక్షుడు నానావల్ కుమార్ యాదవ్
- శంషాబాద్ (మం) లోని నర్కూడ లో శ్రీ మల్లికార్జున యాదవ సంఘం ఆధ్వర్యంలో వైభవంగా గణేష్ నవరాత్రి వేడుకలు
- భక్తులకు అన్నదానం నిర్వహించిన నానావల్ కుమార్ యాదవ్



రాజేంద్రనగర్, ఆగస్టు 31 (నగరనిజం ప్రతినిధి): శ్రీ వినాయక నవరాత్రి ఉత్సవాలు భారతీయ సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీక వంటివని శ్రీ మల్లికార్జున యాదవ సంఘం అధ్యక్షుడు నానావల్ కుమార్ యాదవ్ అభిప్రాయపడ్డారు. వినాయక నవరాత్రి ఉత్సవాలతో గ్రామాల్లో ఎక్కడ చూసినా సరే ఆధ్యాత్మిక శోభ వెల్లివిరుస్తోందని ఆయన పేర్కొన్నారు. మరోవైపు వినాయక నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ప్రజలకు అన్నదానం నిర్వహించడం గొప్ప సంస్కృతి అని కుమార్ యాదవ్ చెప్పారు. రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం లోని నర్కూడ వద్ద శ్రీ మల్లికార్జున యాదవ సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వినాయక నవరాత్రి ఉత్సవాలు ఆదివారం నాటికి ఐదో రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా మల్లికార్జున యాదవ సంఘం అధ్యక్షుడు నానావల్ కుమార్ యాదవ్ భక్తులకు అన్నదానం నిర్వహించారు. కుల మతాలతో పాటు పార్టీలకు అతీతంగా రాజకీయ నాయకులు, ప్రజాప్రతినిధులు తరలివచ్చి ఈ వేడుకలో పాల్గొన్నారు. శంషాబాద్ మండల్ మాజీ జెడ్పిటిసి నీరటి తన్వీరాజు ముదిరాజ్, శంషాబాద్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గడ్డం శేఖర్ యాదవ్, గులాబీ పార్టీ సీనియర్ నేత, మల్కారం సహకార బ్యాంక్ చైర్మన్ బూర్కుంట సతీష్,బీజేపీ సీనియర్ నేత నాగేష్ గౌడ్, కాంగ్రెస్ నేత నీరటి శేఖర్ ముదిరాజ్, స్థానిక మాజీ సర్పంచ్ సున్నిగంటి సిద్దులు, మాజీ ఎంపిటిసి గౌతమి అశోక్, గౌడ సంఘం అధ్యక్షుడు కుమార్ గౌడ్ తదితర నాయకులు పెద్ద ఎత్తున తరలివచ్చి గణనాథుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వీరికి ఘనంగా స్వాగతం పలికిన నానావల్ కుమార్ యాదవ్... శాలువా కప్పి ఘనంగా సన్మానించి తీర్థ ప్రసాదాలు అందజేశారు.

### ప్రజలకు అన్నదానం నిర్వహించిన నానావల్ కుమార్ యాదవ్

గణేష్ నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని మల్లికార్జున యాదవ సంఘం అధ్యక్షుడు నానావల్ కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో ప్రజలకు అన్నదానం నిర్వహించారు. ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చి అన్న ప్రసాదం స్వీకరించారు. ఈ సందర్భంగా మాట్లాడిన నానావల్ కుమార్ యాదవ్.... వినాయక నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని ప్రజలకు అన్నదానం నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు. ప్రజలంతా సంస్కృతి, సాంప్రదాయాలతో వినాయక నవరాత్రి ఉత్సవాలను అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకుంటున్నారని చెప్పారు. వినాయక నవరాత్రి ఉత్సవాల నేపథ్యంలో గ్రామాల్లో ఎక్కడ చూసినా సరే ఆధ్యాత్మికత వాతావరణం నెలకొందన్నారు. వినాయక నవరాత్రి ఉత్సవాలు భారతీయ సంస్కృతి సాంప్రదాయానికి ప్రతీక వంటివని నానావల్ కుమార్ యాదవ్ అభిప్రాయపడ్డారు. వినాయక నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహించడానికి సహకరిస్తున్న ప్రతి ఒక్కరికి ఆయన పేరుపేరునా కృతజ్ఞతలు చెప్పారు. ఈ కార్యక్రమంలో స్థానిక నేతలు మెండే కుమార్ యాదవ్, జైహింద్, శేఖర్ యాదవ్, ఎం. శ్రీనివాస్, ఉపేందర్ యాదవ్, నానావల్ అంజయ్య, దన్నాడ బిక్షపతి, సంపత్ కుమార్ యాదవ్, దన్నాడ సాయి సందీప్ యాదవ్, సందీప్ యాదవ్, గుర్రంపల్లి జగదీష్, గుర్రంపల్లి కుమార్ సహా శ్రీ చైతన్య యూత్ క్లబ్, ముదిరాజ్ సంఘం, గౌడ సంఘం, హరిజన సంఘం యువజన సంఘాల నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.





## గాంధీనగర్ కాలనీలో ఘనంగా అన్న దాన ప్రసాదం

- ముఖ్య అతిథులుగా మల్లెపూల శ్రీకాంత్



**నగర నిజం న్యూస్ ఆగస్టు 31** జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి గాంధీ నగర్ కాలనీ గల్లీకా గణేష్ యూత్ అసోసియేషన్ వారు ఘనంగా అన్నదానం కార్యక్రమం నిర్వహించారు ముఖ్య అతిథులుగా. కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లెపూల శ్రీకాంత్ ఈ కార్యక్రమానికి హాజరు అయ్యారు పూజా కార్యక్రమాలు అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొనడం ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన వారు శ్రీకాంత్ రెడ్డి. మధు గౌడ్. ఈ కార్యక్రమానికి.నరసింహ.పందిరి శ్రీనివాస్. తోటి శ్రీనివాస్. భాస్కర్. శ్రీకాంత్ రెడ్డి. మధు గౌడ్. నవీన్. సాయి. రవీంద్ర. వినోద్. అరుణ్. ప్రణయ్. పెద్ద ఎత్తున భక్తులు కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు

## వినాయకుని ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలి.

**గల్లీకా గణేష్ యూత్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం.**

**ప్రత్యేక పూజలు నిర్వహించిన కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీకాంత్.**



జవహర్ నగర్ ఆగస్టు 31 ( నగర నిజం న్యూస్): జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ఐదవ డివిజన్ గాంధీనగర్ "గల్లీ కా గణేష్ యూత్ అసోసియేషన్" ఆధ్వర్యంలో ఆదివారం అన్నదాత శ్రీకాంత్ రెడ్డి మధు గౌడ్ ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లెపూల శ్రీకాంత్ యాదవ్ హాజరై గణేశు నికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ మాట్లాడుతూ ఆదిదేవుడు విఘ్న వినాయకుడు చల్లని దీవెనలు ఇచ్చే బొజ్జ గణపయ్యను పూజించడం పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నానని, ఆ గణేష్ ని ఆశీస్సులు జవహర్ నగర్ ప్రజలందరిపై ఉండాలని మనస్ఫూర్తిగా ఆ విగ్నేష్ ని కోరుకున్నట్టు తెలిపారు. అన్ని దానాల్లోకెల్లా అన్నదానమే గొప్పదని అన్నం పరబ్రహ్మ స్వరూపమని గల్లికా గణేష్ యూత్ అసోసియేషన్ సభ్యుల సహకారం వారి సమైక్యత గొప్పదని వారు ఇలాంటి ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించాలని తద్వారా సేవా కార్యక్రమాల్లో యువత ముందుండాలని పిలుపునిచ్చారు. అనంతరం కాలనీ ప్రజలే కాకుండా డివిజన్లోని ప్రజలకు మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అన్నదాత శ్రీకాంత్ రెడ్డి, మధు గౌడ్, నాయకం భాస్కర్ పటేల్, అసోసియేటెడ్ మెంబర్స్ నవీన్, సాయి, రాఘవేంద్ర ,వినోద్, అరుణ్, ప్రణయ్, కాలనీ ప్రజలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## లడ్డు వేలం పాటలో దక్కించుకున్న దేవునిపల్లి బ్రదర్స్..

- జై బోలో గణేష్ మహారాజ్ కి..
- విరాపూర్ గ్రామంలో నిమర్జన కార్యక్రమం..



చౌడాపూర్ మండల ప్రతినిధి ఆగస్టు 31(నగర నిజం):చౌడాపూర్ మండల పరిధిలోని వీరాపూర్ గ్రామంలో భగత్ సింగ్ యూత్ ఆధ్వర్యంలో ప్రతిష్టించిన గణనాధుని నిమర్జనం సందర్బంగా పెద్ద లడ్డు అత్యధికంగా ధర పలికిన దేవునిపల్లి బ్రదర్స్ 41,500/- రూపాయలకు దక్కించుకోవడం జరిగింది.లడ్డు వేలం పాటలో సంపత్ రెడ్డి,మధుసూదన్ రెడ్డి,వర్ధన్ రెడ్డి,అంజి,రవి,శివాజీ,గిరి,శ్రీను,భీమయ్య,సత్యం,సి సత్యం,ఆలుగడ్డ రాజు,మల్లేష్,హనుమంతు,గాలి దత్తయ్య,గ్రామస్తులు,తదితరులు పాల్గొన్నారు.

# వెనకబడిన తరగతుల కోసం 42 శాతం బీసీల రిజర్వేషన్


- తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి గౌరీ సతీష్

మొయినాబాద్, ఆగస్టు 31(నగర నిజం): బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల కల్పనకు రాష్ట్ర శాసన సభలో ఏకతీర్మాణం కావడం బీసీలందరూ హర్షించదగ్గ విషయమని తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి గౌరీ సతీష్ అన్నారు. ఆదివారం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర శాసన సభ వర్షాకాల సమావేశాలు రెండురోజులు ఆదివారంతోనే ముగిశాయని తెలిపారు. రాష్ట్రంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు కాంగ్రెస్ పార్టీ తీసుకువచ్చిన బిల్లులు రూపొందించిన సర్కార్ దానిని అసెంబ్లీలో అన్ని పార్టీలు కలిసి ఏకగ్రీవ తీర్మాణం చేయడం బీసీల వర్గానికి ఎంతో మేలు అని అన్నారు. సామాజిక తెలంగాణను ఇచ్చిన సోనియాగాంధీ కలలు తెలంగాణ రాష్ట్రంలో ఈరోజు అసెంబ్లీ సమావేశాల్లో సాకారం అయిందన్నారు. తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీకి కామారెడ్డి డిక్లరేషన్లో చేసిన తీర్మాణానికి అనుగుణంగా అసెంబ్లీ సమావేశాలలో అన్ని పార్టీల సమక్షంలో బీసీలకు దారి చూపిందన్నారు. దీనికి ముఖ్యంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి, ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, పొన్నం ప్రభాకర్రెడ్డిల కృషితో రిజర్వేషన్ల కల్పన రాష్ట్ర మంత్రి ఆమోదించి రాష్ట్ర శాసన సభలో అన్ని పార్టీతో ఏకతీర్మాణం చేసుకోవడం ఎంతో విశేషం అన్నారు. రానున్న ఎన్నికల్లో స్థానిక సంస్థలతో పాటు విద్యా, ఉద్యోగాలలో బీసీలకు చట్టబద్ధంగా 42 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు ఇది ఎంతో అవకాశం అన్నారు. బీసీ రిజర్వేషన్ల పెంపుకు ఎలాంటి అడ్డంకులు లేకుండా అన్ని పార్టీలు శాసన సభలో ఆమోదిస్తు హర్షం వ్యక్తం చేయడం తెలంగాణ అన్ని రాజకీయ పార్టీలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. రానున్న స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు కొనసాగించే విదంగా ప్రభుత్వం అసెంబ్లీలో ఈ తీర్మాణం తీసుకురావడం జరిగిందన్నారు. ఇది తెలంగాణ రాష్ట్రంలోని బీసీ ముద్దుబిడ్డలకు ఎంతో పరిణామం అని ఆయన అన్నారు.



# ఘనంగా పూడూరు ముదిరాజ్ సంఘం గణనాథుని నిమజ్జన మహోత్సవం

మేడ్చల్ ఆగస్టు 31 ( నగర నిజం)మేడ్చల్ మున్సిపాలిటీ పరిధి పూడూరు గ్రామంలో ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణనాథుని నిమజ్జన మహోత్సవాన్ని ఆదివారం రోజు నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించి. గ్రామస్తులందరూ సుఖ సంతోషాలతో సుభిక్షంగా ఉండాలని ,రైతుల పాడిపంటలు సమృద్ధిగా పండి అధిక దిగుబడులు రావాలని ఆ లంబోదరుడిని వేడుకున్నట్లు పూడూరు ముదిరాజు సంఘం సభ్యులు తెలిపారు.గత ఐదు సంవత్సరాలుగా యూత్ కమిటీ ఆధ్వర్యంలో గణనాథుడి ప్రతిమను సంఘంలో ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. లంబోదరుడి లడ్డు వేలం పాట నిర్వహించగా దత్తు ప్రింటింగ్ ప్రెస్ ప్రోపరేటర్. నీరుడి మహేందర్ కైవసం చేసుకున్నారు.విఘ్నేశ్వరుడిని మెదక్ జిల్లా లోని ఏడుపాయల వనదుర్గ భవాని మాత ఆలయ ప్రాంగణ ంలోని మంజీరా నదిలో నిమజ్జనం చేశారు.కార్యక్రమంలో యూత్ కమిటీ అధ్యక్షులు మార్కంటీ నాగరాజు,ఉపాధ్యక్షులు జీ.పరమేష్,నీరుడి శ్రీరామ్,గౌతమ్, సభ్యులు మర్రిచెట్టు ప్రసాద్,కొండ శ్రీనివాస్,మేకల కృష్ణ,తిరుమణి రమేష్,వెంకట్ లచ్చు నర్సింహ,రవి అర్జున్,నరేందర్ తదితరులు పాల్గొన్నారు.





# వివేకానంద కాలనీలో దర్జాగా అక్రమ నిర్మాణాలు





- అనుమతులు లేకుండానే ఆకాశ హార్మోన్యాలు

**రాజేంద్రనగర్, ఆగస్టు 31 (నగరనిజం ప్రతినిధి):** రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని వివేకానంద కాలనీ, వెల్లంకి నగర్ కాలనీల్లో అక్రమ నిర్మాణాలు జోరందుకున్నాయి. జీవో 111 నిబంధనలకు తూట్లు పొడుస్తూ ఎవరికి వారే యమునా తీరే అన్న చందంగా అనుమతులు లేకుండానే జోరుగా అక్రమ నిర్మాణాలు సాగిస్తున్నారు. జంట జలాశయాలైన హిమాయత్ సాగర్, ఉస్మాన్ సాగర్ జలాశయాల పరిరక్షణ కోసం శంషాబాద్ సహా మండలం లోని గ్రామాలన్నింటిని జీవో ట్రిబుల్ వన్ పరిధిలోకి చేర్చారు. జీవో ట్రిబుల్ వన్ నిబంధన కారణంగా శంషాబాద్ పరిధిలో ఎక్కడ కూడా ఎలాంటి నిర్మాణాలకు అనుమతులు లేవు. అయితే అనుమతులు లేకుండా జి ప్లస్ టు భవన నిర్మాణాలు సాగించడం మాట దేవుడెరుగు ఆకాశమే హద్దు అన్నట్లుగా అక్రమ నిర్మాణాలు సాగుతున్నాయి. మున్సిపల్ అధికారులు చూసీ చూడనట్లుగా వ్యవహరిస్తుండడంతో శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని వివేకానంద కాలనీ, వెల్లంకి నగర్ కాలనీల్లో అక్రమ నిర్మాణాలు జోరందుకున్నాయి. మున్సిపల్ నుండి ఎలాంటి అనుమతులు పొందకుండానే నాలుగు, ఆరు అంతస్తుల భవనాలు నిర్మిస్తున్నారు. నిబంధనలకు విరుద్ధంగా బహుళ అంతస్తు భవనాలు నిర్మిస్తుండడం పట్ల సర్వత్రా ఆందోళన వ్యక్తమవుతోంది. చాలా మటుకు కాలనీలోని చాలామంది జి ప్లస్ టు భవనాలు నిర్మించుకోగా కొందరు అక్రమార్కులు బరితెగిస్తున్నారు. నిబంధనలు....గీబంధనలు జాంతానై అంటూ ఇష్టారాజ్యంగా బహుళ అంతస్తు భవనాలు నిర్మిస్తున్నారు. ఈ నేపథ్యంలో వివేకానంద నగర్ కాలనీ, వెల్లంకి నగర్ కాలనీల్లో నిబంధనలకు విరుద్ధంగా ఆకాశమే హద్దు అన్నట్లుగా బహుళ అంతస్తు భవనాలు నిర్మిస్తున్న అక్రమార్కులపై చర్యలు తీసుకోవాలని స్థానికులు అధికారులను కోరుతున్నారు.

# సమాధుల స్థల సాధనకై శాంతియుత మహా ర్యాలీ





**ఖమ్మం: ఆగస్టు 30, ( నగర నిజం బ్యూరో ):** ఖమ్మం పట్టణంలో సి.యస్.ఐ.ఏడు సంఘాలకు కలిపి ఉన్న పాత సమాధుల తోట స్థలం పూర్తిగా నిండిపోయి ఒకే సమాధిలో 2 , 3 కలిపి సమాధి చేయాల్సిన పరిస్థితి ఏర్పడిందని , ఈ నేపథ్యంలో ది.రైట్ రెవ.వాడపల్లి ప్రసాదరావు తండ్రి ఆధ్వర్యంలో సుమారు 5 ఎకరముల భూమిని కొత్తగుడెం అల్లీపురం గ్రామ పరిధిలో కొనుగోలు చేయడం జరిగింది . అయితే కొన్ని అనివార్య కారణాల వలన చుట్టూ ప్రహరీ గోడ నిర్మించలేకపోయారని అన్నారు . ప్రస్తుత బిషప్ గారైన ది.రైట్ రెవ. డా? కె. పద్మారావు తండ్రి నాలుగు సంవత్సర ముల క్రితం శంఖుస్థాపన శిలాఫలకాన్ని ఆవిష్కరించారు . కొంతమంది దుర్మార్గులు ఆ శిలాఫలకాన్ని ఎత్తుకు పోయారు . ఇప్పుడు ఉన్న పరిస్థితులల్లో కొంతమంది భూకబ్జాదారులు తప్పుడు పత్రాలు సృష్టించి ఆ భూమిని ప్లాట్లు చేసి విక్రయిస్తూ , గుడిసెలు కట్టుకుని అక్రమ నివాసం ఉంటూ , అక్రమ కరెంటు ఏర్పరుచుకున్నారు . ఈ పరిస్థితిని గమనించి మన సంఘ పెద్దలు బిషప్ తండ్రి ని , జిల్లా కలెక్టర్ ని , గౌరవ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు లను కలిసి సమస్యను తెలియజేయగా వారు సానుకూలంగా స్పందించి ఆ స్థలాన్ని తిరిగి పొందేలా సహాయం చేస్తామని హామీ ఇచ్చారు . “ఒక్క గజం భూమిని కూడా వదిలేదు లేదని” మన బిషప్ మంచి స్పూర్తితో ప్రత్యేక కమిటి ఏర్పాటుచేసి మా స్థలని మాకు ఇప్పించాలని కోరుతూ చర్చి కంపౌండ్ సి.యస్.ఐ.సెయింట్ మేరీస్ చర్చ్ నుండి జెడ్ పి సెంటర్ వరకు శాంతియుతంగా మహా ర్యాలీని నిర్వహించారు . ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ పల్లా రోజిలిన్ మాజీ కౌన్సిలర్ దొడ్డ అశోక్ విజయ్ పాల్ జోసెఫ్ రామారావు పాస్ట్రేట్ చైర్మన్ రెవరెండ్ వి.విశ్వం ఖమ్మం గ్రూప్ చైర్మన్ ఏ రమేష్ కందుల డేవిడ్ విడిఐ జయరాజ్ శేఖర్ బాబు రామారావు సంజీవరావు పిల్లి దాస్ , కనకరాజు అనాలి బుడిగె పాల్ ఆర్ వి జార్జ్ రెవ.చిత్రాజ్ ,రెవ.శ్రీనివాస్ పాల్ రెవ.ఏసుబాబు మరియు సెక్రటరీ ట్రెజరర్ కమిటీ సభ్యులు క్రైస్తవ విశ్వాసులు తదితరులు పాల్గొన్నారు.

## తపోవన్ హైస్కూల్ లో ఘనంగా గణేష్ నిమజ్జనం వేడుకలు




**ఆగష్టు 31,(నగరనిజం ప్రతినిధి)** మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర మండలంలో తపోవన్ పాఠశాలలో ప్రతిష్ఠించిన మట్టి గణపయ్యకు 5 రోజులు ఘనంగా పూజలు నిర్వహించి ఆదివారం సాయంత్రం నిమజ్జనం నిర్వహించడం జరిగింది. వినాయకుడి చేతిలో ఉంచిన లడ్డును పాఠశాలలో నాన్ టీచింగ్ స్టాఫ్ గా పని చేసే మచేందర్ రెడ్డి 7116 రూపాయలకు కు,గణపతి పాదాల వద్ద ఉంచిన లడ్డు మరియు ఫలహారములను 7వ,8వ,9వ,10వ తరగతి విద్యార్థులందరూ కలిసి 12116 రూపాయలకు దక్కించుకోవడం రూపాయలకు దక్కించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ వర్కుటి నిరంజన్ రెడ్డి,పాఠశాల ఉపాధ్యాయులు చంద్రయ్య, నర్సింహులు,రవి,శ్రీనివాసులు, ఇక్బాల్ పాష,తిరుపతయ్య, కురు మూర్తి,నాగరాజు,అనురాధ, ఉమ,సబీహా, పావని,అనిత, భవాని,స్వప్న,శిరీష,కరిష్మా, మౌనిక,లత,గౌతమి పాల్గొన్నారు.

## బీసీలకు 42% రిజర్వేషన్లు చారిత్రాత్మకం

### కూసుమంచి మాజీ ఎంపీపీ జూకూరి గోపాల్ రావు

- **తెలంగాణరాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి మంత్రివర్గానికి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కి ధన్యవాదాలు**
- **బిసి 42% రిజర్వేషన్ చారిత్రాత్మక నిర్ణయం.**



**ఖమ్మం: ఆగస్టు 30, ( నగర నిజం బ్యూరో ):**పంచాయతీల్లో రిజర్వేషన్లలో గత ప్రభుత్వం విధించిన పరిమితిని ఎత్తివేయాలని రాష్ట్ర క్యాబినెట్ నిర్ణయించింది. ఇందుకోసం పంచాయతీరాజ్ చట్టంలోని సెక్షన్ 285 (ఏ )కు సవరణ బిల్లు మున్సిపల్ చట్ట సవరణ బిల్లులు. కూడా కాంగ్రెస్ ప్రభుత్వం నేతృత్వంలో ఆమోదం పొందాయి. దీని ద్వారా రిజర్వేషన్లలో స్థానిక సంస్థ ల్లో బీసీలకు 42% రిజర్వేషన్లు ఇస్తూ జీవో తీసుకురావాలని మంత్రి వర్గం నిర్ణయం తీసుకుంది. ఈ నిర్ణయం పట్ల బిసి లందరు హర్షం వ్యక్తం చేస్తున్నారు, కాంగ్రెస్ పార్టీ మాత్రమే బీసీలకు. బడుగు బలహీన వర్గాల వారికి అండగా ఉంటుందని మరోసారి రుజువైందన్నారు. కాంగ్రెస్ పార్టీ కి రాష్ట్ర ప్రజలంతా పాలేరు నియోజకవర్గ ప్రజలుఅండగా ఉండాలని అన్నారు.

## మాజీ క్రికెటర్ అజారుద్దీన్‌కు మంత్రి పదవి?

మొదటి పేజీ తరువాయి

ఎన్నికల్లో మద్దతు పలికిన తమను కాంగ్రెస్ విస్మరించిందని పలు ముస్లిం సంఘాలు అసంతృప్తి వ్యక్తం చేశాయి. ఈ నేపథ్యంలో, అజారుద్దీన్‌ను ఎమ్మెల్సీ చేసి, మంత్రి పదవి ఇవ్వడం ద్వారా ఈ లోటును భర్తీ చేయాలని కాంగ్రెస్ అధిష్ఠానం వ్యూహాత్మకంగా అడుగు వేసినట్లు స్పష్టమవుతోంది. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ ముగ్గురు ముస్లిం అభ్యర్థులను నిలబెట్టగా, ఎవరూ గెలవలేదు. అజారుద్దీన్ సైతం జూబ్లీహిల్స్‌లో బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి గోపినాథ్ చేతిలో 16,337 ఓట్ల తేడాతో ఓటమి పాలయ్యారు.

### అనూహ్యంగా దక్కిన అవకాశం

వాస్తవానికి ఈ ఎమ్మెల్సీ స్థానాల భర్తీ వెనుక పెద్ద న్యాయపోరాటమే నడిచింది. గత బీఆర్ఎస్ ప్రభుత్వం దాసోజు శ్రావణ్, కుర్ర సత్యనారాయణలను ఎమ్మెల్సీలుగా నామినేట్ చేయగా, అప్పటి గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ తిరస్కరించారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక ప్రొఫెసర్ కోదండరాం, ‘సియాసత్’ పత్రిక సంపాదకుడు అమీర్ అలీ ఖాన్‌లను నామినేట్ చేసింది. అయితే, వీరి నియామకాన్ని సవాలు చేస్తూ బీఆర్ఎస్ నేతలు సుప్రీంకోర్టును ఆశ్రయించారు.

# ఖమ్మం జిల్లా జె సి బి ల సంఘం నూతన కార్యవర్గ జిల్లా అధ్యక్షుడిగా భూక్య అశోక్ నియామకం




**ఖమ్మం: ఆగస్టు 30, ( నగర నిజం బ్యూరో ):** , ఖమ్మం జిల్లా జెసిబిల సంఘం నూతన కార్యవర్గాన్ని ఆదివారం జి ఆర్ ఆర్ కన్వెన్షన్ నందు ఎన్నుకున్నారు ఖమ్మం జిల్లా జెసిబి సంఘం అధ్యక్షులుగా గోపాలపురానికి చెందిన భూక్య అశోక్ ఎన్నుకున్నారు మరియు కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు, కార్యదర్శిగా చల్లా శ్రీనివాస్, ఉపాధ్యక్షుడిగా పల్లె శ్రీనివాస్, జాయింట్ కార్యదర్శిగా వెంపటి స్వామి, కోశాధికారిగా నాగన్న వంశీని ఎన్నుకున్నారు ఈ సందర్భంగా నూతన కార్యవర్గాన్ని ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా అధ్యక్షుడు మాట్లాడుతూ జెసిబి యాజమాన్య ఉన్నటువంటి సమస్యలను ప్రతి ఒక్కరూ కలిసి పరిష్కరించుకుందామని, ఒక గంటకు 1500 రూపాయలు రెండు గంటలకు పైన ఎంత సమయం జెసిబి పనిచేసిన 1300 రూపాయలు తీసుకోవాలని నిర్ణయించినారు, జెసిబి ఓనర్ల సమస్యలను పరిష్కరించడానికి ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటారని తెలియజేశారు, ఈ కార్యక్రమంలో మలీదు లక్ష్మీనారాయణ, తిరుపతిరావు, వెంకట్రావు యాదయ్య వెంకటి మధు రాజా ప్రసాదు తదితరులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేశారు.



## హైదరాబాద్ విమోచన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహిస్తాం

- **బండి సంజయ్**

సెప్టెంబర్ 17న హైదరాబాద్ విమోచన దినోత్సవాన్ని ఈసారి అత్యంత ఘనంగా నిర్వహించనున్నట్లు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ స్పష్టం చేశారు. ప్రధాని నరేంద్ర మోదీ తన ‘మన్ కీ బాత్’ కార్యక్రమంలో చారిత్రక ‘ఆపరేషన్ పోలో’ను గుర్తుచేసుకోవడంపై ఆయన హర్షం వ్యక్తం చేశారు. నిజాం నిరంకుశ పాలనలో మగ్గిపోయిన హైదరాబాద్ సంస్థానాన్ని ఉక్కు మనిషి సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ అతి తక్కువ సమయంలోనే ‘ఆపరేషన్ పోలో’ ద్వారా భారతదేశంలో విలీనం చేశారని సంజయ్ గుర్తుచేశారు. ఆదివారం ప్రధాని మోదీ ‘మన్ కీ బాత్’ ప్రసంగం అనంతరం కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి, కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ ‘ఎక్స్’ ద్వారా స్పందించారు. “సెప్టెంబర్‌లో వచ్చే హైదరాబాద్ విమోచన దినోత్సవాన్ని ఘనంగా జరుపుకుంటాం. ఆపరేషన్ పోలోలో పాలుపంచుకున్న వీరులందరినీ స్మరించుకుందాం” అని బండి సంజయ్ తన పోస్ట్‌లో పేర్కొన్నారు. అంతకుముందు, తన నెలవారీ రేడియో కార్యక్రమం ‘మన్ కీ బాత్’లో ప్రధాని మోదీ మాట్లాడుతూ.. హైదరాబాద్ ప్రజల స్వేచ్ఛ కోసం సర్దార్ పటేల్ నేతృత్వంలో జరిగిన ఆపరేషన్ పోలోను, సాయుధ బలగాల ధైర్యసాహసాలను కొనియాడారు.

# ఎస్టీ జాబితా నుండి లంబాడీలను తొలగించాలని అనుకోవడం అవివేకం

- **సేవాలాల్ సేన జాతీయ కమిటీ వర్కింగ్ ప్రెసిడెంట్ బానోత్ కిషన్ నాయక్**

**ఖమ్మం: ఆగస్టు 30, ( నగర నిజం బ్యూరో ):** ఖమ్మం బంజారా భవనంలో సేవాలాల్ సేన జాతీయ కమిటీ వర్కింగ్ ప్రెసిడెంట్ బానోత్ కిషన్ నాయక్ , టీఎస్ టి.టి.ఎఫ్ ( టీఎస్ టి టి ఎఫ్ )రాష్ట్ర అధ్యక్షులు బానోత్ వీరు నాయక్ ల ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో ఇటీవల ఎస్టీ జాబితా నుండి లంబాడీలను తొలగించాలనే అంశంపై సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేసిందని దీనిని గిరిజన సంఘాల జేఏసీ పూర్తిగా ఖండిస్తుందన్నారు . రాష్ట్రంలో గిరిజన లంబాడి బిడ్డలు ఆదివాసి బిడ్డలు కలిసి సంతోషంగా జీవిస్తున్న క్రమంలో రాజకీయ లబ్ధి కోసం రెండు వర్గాల మధ్య చిచ్చు పెట్టి రాష్ట్రంలో అశాంతిని కలిగే విధంగా చేసే ప్రయత్నం మానుకోవాలని హెచ్చరించారు . ఎవరైతే ప్రజా ప్రతినిధిగా ఉంటూ పిటిషన్ దాఖలు చేసిన వారికి మేము లంబాడి బిడ్డలుగా సూచిస్తున్నాము . ఎస్టీ జాబితాలో లంబాడీలు 1976లో రాజ్యాంగబద్ధంగా పొందుపరిచి రిజర్వేషన్లు అనుభవిస్తున్నారు . ఇటువంటి తరుణంలో రెండు వర్గాల మధ్య విభేదాలు సృష్టించొద్దని షెడ్యూల్ తెగల జాతులు అందరూ కలిసి ఐక్యంగా ఉండాలని విభేదాలు సృష్టించే వార్తలు నమ్మొద్దని




అన్నారు . తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బాధ్యత తీసుకొని పరిస్థితిని చక్కబట్టే ప్రయత్నం చేయాలని కోరుకుంటున్నాము అన్నారు . ఈ కార్యక్రమంలో టీఎస్ టి.టి.ఎఫ్ మహబూబాద్ జిల్లా అధ్యక్షులు భద్రు నాయక్ , ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి పాపాలాల్ , ఏఐబిఎస్ఎస్ రాష్ట్ర నాయకులు రామ్మూర్తి నాయక్ భీముడు చంద్రం రంజిత్ టీజీబీఈఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు శోభన్ నాయక్ అడ్వకేట్ హరి గిరిజనసంగం భూక్యా కృష్ణ బోడ రమేష్ జిల్లా అధ్యక్షులు మంగీలాల్ జాదవ్ గిరిజన మోర్చా నాయకులు రవీందర్ సేవాలాల్ సేన నాయకురాలు తారాబాయి శంకర్ శ్యాం నాయక్ టీఎస్ టి.టి.ఎఫ్ జిల్లా నాయకులు సీతారాం మండల నాయకులు వీరు నాగేశ్వరరావు దేవా సింగ్ బాలాజీ బంజారా ఎంప్లాయిస్ అధ్యక్షులు శోభన్ నాయక్ తదితరులు పాల్గొన్నారు .

# గణేష్ నవరాత్రి ఉత్సవాలలో స్థానిక నాయకులతో కలిసి ప్రత్యేక పూజలు చేసి అన్నదాన కార్యక్రమం లో పాల్గొన్న బండి రమేష్



**కూకట్పల్లి ఆగస్టు 31,(నగర నిజం ప్రతినిధి) :** కూకట్పల్లి నియోజకవర్గం పలు డివిజన్ లో గణేష్ మండపాలను సందర్శించిన కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇంచార్జ్ బండి రమేష్, ఆదివారం నియోజకవర్గ పరిధిలోని పలు గణేష్ మండపాలను సందర్శించారు. కెపిహెచ్బి కాలనీ, మూసాపేట, అల్లాపూర్ తదితర ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన వినాయక మండపాలను స్థానిక నాయకులతో కలిసి రమేష్ సందర్శించుకున్నారు. ప్రత్యేక పూజలు నిర్వహించారు. నిర్వాహకులు పలుచోట్ల భక్తులకు అన్నదానం కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. భక్తులందరూ ఆయురారోగ్య అష్టైశ్వర్యాలతో సుఖసంతోషాలతో వర్ధిల్లాలని రమేష్ ఈ సందర్భంగా ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

Edited & printed and owner,publisher Yela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed Y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor Yela purushotham.(H.O) : plot no:31,H-No 1-13,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
RNI NO: APTEL/2013/54450.(PRGI) .PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE